# అందమైన ఆలోచన


జోబిశెట్టి శ్రీనివాసరావు

**ఇంటి గుమ్మం దాటుతూ చేతివాచీవైపు చూశాను ... తొమ్మిదీ ఇరవై నిమిషాలు. నేనా టైముకి గాంధీనగర్ సిటీబస్టాపులో ఉండాలి. సరిగ్గా తొమ్మిదిన్నరకు నేను ఎక్కవలసిన సిటీబస్సు ఆ స్టేజికొస్తుంది. రోడ్డుమీద కనుచూపుమేరలో ఖాళీ రిక్షాగానీ, ఆటోగానీ కనిపించలేదు. ఆ సమయంలో వాటికోసం ఎదురుచూసి లాభంలేదు గనుక వేగంగా ముందుకు నడవసాగాను.**

నేనెంత వేగంగా నడిచినా బస్టాపు చేరుకునేసరికి ఇరవై నిమిషాలు పడుతుంది. క్రాస్‌రోడ్‌లో ఉన్న రైల్వే గేటు పడితే తప్ప ఆ బస్సు అందదు. ఆ తర్వాతి బస్సులో వెళ్లొచ్చు కానీ ఆఫీసు చేరేసరికి ఓ అరగంటైనా అసల్యమవుతుంది. తమ అధికార దర్పాన్ని ప్రదర్శించడానికి ఏ వంక దొరుకుతుందా అని అనుక్షణం ఎదురుచూసే మా ఆఫీసరుగారి ముందు తలొంచుకు నిలబడ్డం తప్పనిసరవుతుంది.

ఉదయం మామూలు టైముకి లేచి ఉంటే నాకీ అవస్థ లేకపోయేది. అప్పలకొండని గురించిన ఆలోచనలతో రాత్రి చాలాసేపు నిద్రపట్టకపోవడంతో - బారెడు పొద్దెక్కాకగానీ మెలకువ రాలేదు. సాధారణంగా ఇతరుల

స్వవిషయాల్లో జోక్యం చేసుకోని నేను అప్పలకొండ స్వవిషయంలో జోక్యం చేసుకుని అతణ్ణి కించపరుస్తూ మాట్లాడటం తల్చుకుంటే నాకే ఆశ్చర్యమనిపిస్తోంది. పేరునిబట్టి అప్పలకొండకి అయిదు పదుల వయస్సు దాటి ఉంటుందని



మీరనుకుంటే పూర్తిగా పొరపడినట్టే! నేడు చాలామంది తల్లిదండ్రులు తమ పుత్రరత్నాలకు అనిల్ - ప్రవీణ్ - ముఖేష్‌లాంటి ముచ్చటైన మూడక్షరాల పేర్లు పెడుతూ ఉంటే - అప్పలకొండ తల్లితండ్రులు ఆ పేరు ఎందుకు పెట్టారో తెలియదుగాని అతనికి మాత్రం ఇరవై ఆరేళ్లకుమించి ఉండవు. అమ్మాయిలు చూపు తిప్పుకోలేని అందగాడని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.

నా పక్కసీటు పరంధామయ్యగారు ఇటీవల పదవీ విరమణ చెయ్యడంతో - రాజమండ్రి మా బ్రాంచి ఆఫీసులో పనిచేస్తున్న అప్పలకొండని బదిలీచేసి - ఆ సీట్లో వేశారు. అతను ఇక్కడ జాయినై పదిరోజులైంది. ఆ రోజునుంచీ అప్పలకొండతో నాకో చిక్కొచ్చిపడింది ... చిక్కంటే అతనేదో హద్దుమీరి మాట్లాడతాడనీ; అసభ్యంగా ప్రవర్తిస్తాడనీ కాదు. మరి డ్యూటీకి సక్రమంగా రాడా - వచ్చినా - వర్కు సవ్యంగా చెయ్యడా అంటే అదీ కాదు. టైం ప్రకారం ఆఫీసుకొచ్చేస్తాడు. బుద్ధిగా సీట్లో కూర్చుని ఫైలు తెరుస్తాడు. అదిగో, అప్పుడే ప్రారంభమవుతుంది కథ! ఫైలు తెరిచిన కాస్సేపటికే - "టైమెంత శారదగారూ?" అంటాడు. టైం చెప్పిన ఇంకాస్సేపటికి మళ్లీ అదే ప్రశ్న!

అడిగితే టైం చెప్పడంలో తప్పు లేదు. అందువల్ల నేనేమీ అలసిపోను. కానీ, ఆఫీసుకొచ్చింది మొదలు తిరిగి వెళ్లేవరకూ - "టైమెంత? టైమెంత?" అని అదేపనిగా వేధిస్తూ ఉంటే ఎవరికైనా తలనొప్పిగానే ఉంటుంది కదా! ఈ తలనొప్పి భరించలేక "అస్తమానం టైమెందుకండీ బాబూ?" అన్నానొకసారి. దానికి అప్పలకొండ - బ్రాంచి ఆఫీసులో గోడ గడియారం తన సీటుకెదురుగా ఉండేదని; టైం చూస్తూ వర్కు చేయడం అలవాటైపోయిందని; టైం తెలీకపోతే తన పని ముందుకు సాగదని చెప్పాడు.

అతని మాటలు విన్నాక నాకు చటుక్కున మొన్న రిటైరైన పరంధామయ్యగారు గుర్తుకొచ్చారు. ఆయనేమో ఫైలు చూస్తూ చూస్తూ ఏదో అదృశ్య శక్తి పట్టుకున్నట్టు సడెన్‌గా కుర్చీలో బిగుసుకుపోయి కొన్ని క్షణాల అనంతరం చేతిలో ఉన్న పెన్ను వెనక్కి తిప్పి నాలుగైదుసార్లు నొసటిమీద కొట్టుకుని తిరిగి పని ప్రారంభించేవారు. ఇప్పుడు అప్పలకొండ ఉండుండీ టైము తెలుసుకుంటూ ఉంటే తప్ప కలం ఫైలుమీద కదలదంటున్నాడు. అదేం చిత్రమో ఏదోక వింత అలవాటున్నవాళ్లే నా పక్కసీట్లోకొస్తున్నారు!

ఇంతకీ అసలు సంగతేమిటంటే అప్పలకొండ చేతికి వాచీ లేదు. మా సీట్లు ఓ మూలగా ఉండటంవల్ల ఆఫీసు మొదట్లో ఉన్న గోడగడియారం కనిపించి చావదు. పోనీ, ఆఫీసరుగారిని ఇక్కడో గోడ గడియారం పెట్టించమని అడుగుదాం, రండి మహానుభావా! అంటే అప్పలకొండ అందుకూ ధైర్యం చెయ్యలేకపోతున్నాడు. దాంతో అతను అడిగినప్పుడల్లా టైము చెప్పడం నాకో డ్యూటీగా మారిపోయింది.

నిన్న నేను ఆఫీసుకొచ్చిన వెంటనే అర్జంటు లెటరొకటి టైపు చేయాల్సివచ్చింది. నేనా పనిలో నిమగ్నురాలినై ఉంటే, ఆ విషయం తెలిసి కూడా తన మామూలు ధోరణిలో టైమడిగాడు అప్పలకొండ. వినిపించీ మాట్లాడలేదు నేను. అతను ఊరుకోకుండా నాలుగైదుసార్లు టైమడిగి నేను నోరు విప్పకపోవడంతో "అదేమిటండీ, టైమడిగితే మాట్లాడరూ?" అన్నాడు, దాదాపు అరిచినట్టుగా.

అతని వరస చూసి నాకు మహా చిరాకొచ్చింది. గబగబా లెటరు టైప్ చెయ్యటం ముగించి, "మీకు తల్లితండ్రులు ఉన్నారా, అప్పలకొండా?" అన్నాను.

"ఉన్నారండీ!" అన్నాడతను తెల్లబోతూ.

"పెళ్లి కావాల్సిన అక్కచెల్లెళ్లు గాని, అన్నదమ్ములుగాని ఉన్నారా?" అడిగాను.

"నాకు అక్కయ్య మాత్రమే ఉందండీ! ఆమెకు పెళ్లయింది!" చెప్పాడు అప్పలకొండ.

"మీకు పొలం పుట్ర వగైరాలేమైనా ఉన్నాయంటారా?"

"ఆఁ...ఆఁ... లేకేమండీ! నాలుగు ఎకరాల పంట పొలం ఉంది!" గర్వంగా అన్నాడు అప్పలకొండ.

కొన్ని క్షణాలాగి "మీకు పెళ్లయిందా అప్పలకొండా?" అన్నాను.

అతనెందుకో సిగ్గుపడిపోతూ, "పెళ్లి! ... లేదండీ! ఇంకా కాలేదు, శారదగారూ! ఔనూ ... నేను టైం చెప్పమంటే ఈవేళ ఇవన్నీ




## టీవీ 'రిక్షావోడు'

**టీ**వీలో నటించడానికిముందు అచ్యుత్ రిక్షా తొక్కేవాడా ... అన్న అనుమానం కానీ మీకుగానీ రావట్లేదు కదా?

లేదండీ ... అలాంటిదేం లేదు. సినిమాల్లో దాదాపు చిన్నాచితకా హీరోల దగ్గరనుంచి పెద్దపెద్ద స్టార్స్‌వరకూ అందరూ రిక్షా తొక్కినవాళ్లే. అదే మెగాస్టార్ చిరంజీవి అయితే ఏకంగా 'రిక్షావోడు' అన్న టైటిల్‌తోనే సినిమా చేశాడు. 'ఒరేయ్ రిక్షా!' అని ఆర్. నారాయణమూర్తి కూడా పూర్తిస్థాయి రిక్షావోడి పాత్రలో సినిమాలో నటించడం జరిగింది. అలాగే మరి టీవీ రంగానికి వస్తే 'మౌనగీతం' అన్న సింగిల్ ఎపిసోడ్‌లో రిక్షావోడుగా అచ్యుత్ నటించాడు. అప్పుడు షూటింగ్ స్పాట్‌లో తీసిన వర్కింగ్ స్టిల్ ఇది!

ఇంకా ఈచిత్రంలో శ్రుతి, దాని దర్శకుడు దేవరపల్లి నారాయణరావు లతోపాటు అచ్యుత్‌కు సీన్ వివరించి చెప్తున్న స్క్రిప్ట్ రైటర్ మువ్వా శ్రీనివాస్‌ను కూడా చూడవచ్చు.

బ్రీఫ్‌గా ఈ సీన్ ఏమిటంటే - శ్రుతి అచ్యుత్ రిక్షా ఎక్కడానికి సంకోచిస్తూంటుంది. బేరం కుదరక కాదండీ, ఎం.ఏ. గోల్డ్ మెడలిస్ట్ అయిన అతను రిక్షా తొక్కుతుంటే అందులో కూర్చుని ఊరేగడం ఇష్టంలేక. ఆమె మరో రిక్షా ఎక్కడానికి వెళ్లబోతుంటే అప్పుడు అచ్యుత్ అంటాడు - "గోల్డ్ మెడలిస్ట్, పోస్ట్ గ్రాడ్యుయేటు తొక్కే రిక్షా ఎక్కకూడదని మీరు నిర్ణయించుకుంటే...మీకు పాదయాత్ర తప్పదు మేడమ్!" అంటే ఆయన ఉద్దేశ్యం అక్కడ దాదాపు పోస్ట్ గ్రాడ్యుయేట్లే రిక్షాలు తొక్కుతున్నట్లు. సినిమాల్లోనే కాదు, టీ.వీ. సీరియల్స్‌లో కూడా ఇది మామూలేనండీ!



## నేనే నంబర్ వన్!

'ఎస్, నేనే నంబర్ వన్!' అని పాడుతున్న కేడీ నంబర్ వన్‌లా, నోట్లో వెలుగుతున్న సిగరెట్లు, కళ్లకు నల్లద్దాలు, కలర్ కట్‌బనీనూ... ఆ పోజు చూస్తూంటే ఎవరీ రౌడీలకు రౌడీ అని అనిపించకమానదు. ఇంతకీ ఈ రౌడీ నంబర్ వన్‌ని గుర్తుపట్టారా ...?

ఇంకెవరూ, ఏడిద శ్రీరామ్ అండీ, బాబూ! నేడు టీవీ ప్రైవేట్ ఛానెల్స్ పుణ్యమా అని తెగ బిజీ అయిపోయి ఏ ఛానెల్లో చూసినా ఇతనేనట. ఏ సీరియల్లో చూసినా ఇతనేనట! 'తెగ నటించి బాగా సంపాదిస్తున్నడని కాదు మా బాధ! సినిమారంగంనుంచి షిఫ్ట్ అయిపోయి టీవీ రంగానికొచ్చి మాకు పోటీ అయిపోయాడే!' అని (ఏ బార్లో చూసినా అతనేనట - అనే ప్రభాకరరెడ్డి గారి స్టయిల్లో) తెగ వర్రీ అయిపోతున్నారట చాలామంది బుల్లితెర హీరోలు.

మరి బుల్లితెర మేధావుల అంచనా ప్రకారం నేడు రెమ్యూనరేషన్‌పరంగా గానీ, ఇమేజ్‌పరంగా గానీ, ప్రేక్షకుల్లో ఉన్న ఫాలోయింగ్‌పరంగా గానీ ఏడిద శ్రీరామే నంబర్ వన్ అని చెప్పుకోవచ్చంటున్నారు.

ఇంటిదొంగనే కాదు, టీవీ రంగంలోని సత్యాసత్యాలనుకూడా ఈశ్వరుడు కనుక్కోలేడు మరి!

అడుగుతున్నారు దేనికి?" అన్నాడు ఆశ్చర్యంగా నావైపు చూస్తూ.

"చెబుతాను గాని మీకు జీతం ఎంతొస్తుందంటారు?"

"సుమారుగా అయిదువేలండీ!"

"సిగరెట్లు కాల్చడం, మందు పుచ్చుకోవడాల్లాంటివేమైనా చేస్తూంటారేమో!"

"రామ ... రామ! ఇప్పటికొచ్చి మచ్చుకైనా వాటినెప్పుడూ ముట్టుకోలేదండీ!"

"బావుంది, అప్పలకొండా! ఈ లెక్కన మీకెలాంటి అలవాట్లు లేవు! ఏ విధమైన బరువు బాధ్యతలు లేవు! అవునా?"

"ఔనండీ!"

"మరి అలాంటప్పుడు ప్రతిరోజూ టైం టైమంటూ నన్ను బాధించే బదులు మీరే ఒక వాచీ కొనుక్కోవచ్చు కదండీ!" అన్నాను.

"కొనొచ్చనుకోండి ... కానీ, కొనను!" కుండబద్దలు కొట్టినట్టుగా అన్నాడు అప్పలకొండ.

"కొనగలిగిన స్తోమత ఉండి కూడా కొనరా! ఎందుకని?" కోపంగా అడిగాను.

అతను ఏ విధమైన సంకోచం లేకుండా, "మరేం లేదండీ! చౌకరకం వాచీ ఏదొకటి కొని చేతికి తగిలించుకోవడం నాకసలు ఇష్టం ఉండదు, శారదగారూ! అయినా వాచీ కోసం ఇప్పుడు జేబులో డబ్బు ఖర్చు చెయ్యడం దేనికంటారు? రేపో, మాపో నాకెలాగూ పెళ్లవుతుంది కదా! అప్పుడు మా మామగారిచేత ఖరీదైన చేతివాచీ కొనిపించేస్తాను!" అని నవ్వాడు అప్పలకొండ.

చెప్పొద్దూ ... అతని మాటలు వినగానే నా ఒంటిమీద తేళ్లూ, జెర్రులూ పాకినట్లయింది. తీక్షణంగా అప్పలకొండని చూస్తూ, "ఏమిటీ ... వాచీ ... అష్టరాల్! పది, పన్నెండు వందల కొచ్చే చేతివాచీ ... ఇంకా ఎప్పుడో కాబోయే మామగారిచేత కొనిపిస్తారా? ... టైము తెలీకపోతే వర్కు చెయ్యలేని మీరు - మీ మామగారెవరో వాచీ కొనిచ్చేవరకూ ఆఫీసు గోడగడియారాలమీద; నాబోటి వాళ్లమీద ఆధారపడి మా బుర్రలు తినేస్తూ ఉంటారా? ఛ్ఛ ... ! ఇదెంత హేయమైన ఆలోచన! ఈ మాట మీరెలా అనగలిగారో కానీ, వినడానికే అసహ్యంగా ఉంది, అప్పలకొండా! చక్కటి ఉద్యోగం చేస్తూ డబ్బు సంపాదిస్తున్న మీలాంటి యువకుడికి ఉండాల్సిన భావాలివేనా? ఇలా అనేందుకు మీకు సిగ్గెయ్యలేదూ?" అన్నాను ఆవేశంగా.

అప్పలకొండ ముఖం మాడిపోయింది. నిన్నంతా ఇక నాతో మాట్లాడలేదు. ప్రతిరోజూ సాయంత్రం ఆఫీసు విడిచిపెట్టేముందు, "వెళ్తానండీ, శారదగారూ!" అనేవాడల్లా ఆ మాట చెప్పకుండానే వెళ్లిపోయాడు.

ఏమిటో నాకు మతిలేకగానీ, తమ వ్యక్తిత్వాన్ని మరిచి, అదేదో మగతనం అనుకుని మురిసిపోతూ కట్నం, కానుకలకోసం ఆరాటపడే యువకుల సంఖ్య మందులేని రోగంలా దినదినాభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితిలో - ఆ కోవకే చెందిన అప్పలకొండమీద నేను ఆవేశపడి ప్రయోజనమేముంది? అతను నాగురించి ఏమనుకుంటున్నాడో! నా మాటలు అతనికి బాధనే కలిగించాయో, కోపమే తెప్పించాయో! ఎందుకు అనవసరంగా తొందరపడ్డాను? ... ఇలా చూసి అలా టైం చెబితే పోయేదానికి ఈ గొడవంతా ఎందుకు? సరే, జరిగిందేదో జరిగింది. ఆఫీసుకెళ్లగానే అతనికి 'సారీ' చెప్పేస్తే సరిపోతుంది అనుకుంటూ మరికాస్త నడక వేగం పెంచాను.

అలాగైనా బస్టాపు చేరుకునేసరికి కొన్ని సెకన్ల తేడాతో తొమ్మిదీ నలభై నిమిషాలైంది. "పన్నెండో నెంబరు సిటీబస్ వెళ్లిపోయిందాండీ?" బస్టాపులో నిలబడ్డ ఒకతన్ని ఆత్రంగా అడిగాను.

"ఇంకా లేదండీ, నేను కూడా ఆ బస్సుకోసమే ఎదురు చూస్తున్నాను. బహుశా రైల్వే గేటు పడిందేమో!" అని ఓ మారు తల పక్కకి తిప్పిచూసి, "అదిగోనండీ! బస్సు వచ్చేస్తోంది!" అంటూ కంగారుగా కింద ఉన్న బాగ్ తీసి, భుజాన తగిలించుకుని స్టడీగా నిలబడ్డాడతను.

నేను తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

కొన్ని క్షణాల్లో పెరుగుతున్న జనాభాకు నిదర్శనం నేనే అన్నట్టు బస్సొచ్చి బహు భారంగా ఆ స్టేజిలో ఆగింది. రోజూలానే అతి కష్టమ్మీద బస్సులో ప్రవేశించి ఒకచోట ఒంటికాలిమీద నిలబడగలిగాను.

ఇరవై నిమిషాల తర్వాత ఆఫీసు వద్ద బస్సు దిగి లోపలకు నడిచాను. అటెండెన్స్ రిజిస్టర్‌లో

సంతకం చేసి నా సీటు దగ్గరకొచ్చాను.

"నమస్తే, శారదగారూ!" అన్నాడు, అప్పటికే వచ్చి తన సీట్లో కూర్చుని ఉన్న అప్పలకొండ నన్ను చూస్తూనే.

అరె, ఇతనికి నామీద కోపం లేదా! నేనే అపోహపడ్డానా! అనుకుని ప్రతినమస్కారం చేసి, "సారీ, అప్పలకొండా! నిన్న నా మాటలతో మిమ్మల్ని నొప్పించినట్టున్నాను; నచ్చని విషయమేదైనా ఉంటే మొహంమీద అనెయ్యడం నాకలవాటు. అందుకు మీరేమీ అనుకోవద్దు!" అన్నాను.



నేషనల్ సాలిడారిటీ కమిటీ-అవార్డు గ్రూప్ మెజీషియన్ సర్కార్ దంపతులను సత్కరించిన సందర్భంగా తీసిన ఫొటోలో ఎస్.ఎమ్. హాస్పేన్, డాక్టర్ పి.వి. రంగారావు, పి.సి. సర్కార్, జయశ్రీ సర్కార్, అవార్డ్ గ్రూపు జనరల్ మానేజర్ యూసుఫ్.

"లేదు, శారదగారూ! నేనేమీ అనుకోలేదు. ఒకవిధంగా మీరలా అనడమే మంచిదయింది. నిజానికి ఉద్యోగంలో చేరిన కొత్తలో వాచీ కొనుక్కుంటానంటే - 'ఎందుకురా! రేపు నీకు కాబోయే మామగారు ఇవ్వాల్సిన కానుకల లిస్టులో వాచీ కూడా ఒకటి! అంచేత వాచీ కొంటానని, స్కూటరు కొంటానని నువ్వు ఇంకెప్పుడూ పిచ్చిపిచ్చిగా మాట్లాడబోకే!' అన్నారు నాన్న. అప్పట్నుంచీ నేనూ అదే ఆలోచనలో ఉండిపోయాను. నా ఆలోచన ఎంత వక్రమైందో మీరు తెలియజెప్పారు. నిన్న మీ మాటలు వాడి బాణాల్లా నా గుండెల్లో గుచ్చుకున్నాయి. ఆ క్షణం నుంచీ నాకు మనశ్శాంతి లేకుండా పోయింది. మీతో మాట్లాడటానికి మొహం చెల్లలేదు. సాయంత్రం ఆఫీసునుంచి సరాసరి వాచ్‌షాపుకెళ్ళి, వాచీ కొన్నాక గానీ నా మనసు స్థిమితపడలేదు. ఇదిగోనండీ వాచీ! బాగుందో, లేదో చెప్పండి!" అంటూ టేబిలు సొరుగులోంచి వాచీ తీసి నాకందించాడు అప్పలకొండ.

నేను ఆశ్చర్యపోతూ అతనిచ్చిన వాచీ చూశాను. బాగా ఖరీదైనదే! "వాచీ చాలా బాగుంది, అప్పలకొండా! ఇంత అందమైన ఆలోచన కలిగినందుకు మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తున్నాను!" అన్నాను వాచీ తిరిగి అతనికందిస్తూ.

"అందమైన ఆలోచనేమిటి, శారదగారూ?" విస్మయంతో అడిగాడతను.

"మీకష్టార్జితంతో మీరు వాచీ కొనుక్కోవాలని అనుకోవడమే అందమైన ఆలోచన, అప్పలకొండా! ఆ ఆలోచనను ఆచరణలో పెట్టిన మీకు ఇందులో ఎంత సంతృప్తి ఉందో ఈపాటికి తెలిసే ఉంటుంది! నిజానికి, ఎవరినీ యాచించకుండా, పీడించకుండా, బాధించకుండా మన స్వయంశక్తితో మనం జీవించాలన్న ఆలోచనే ఎంతో అందమైంది! అలా జీవించడం వల్ల మనకు కలిగే ఆనందం అనంతమైంది!" అన్నాను.

"ఈరోజు మీరు నాకొక గొప్ప సత్యాన్ని చెప్పారు, శారదగారూ! ఇది ఎప్పటికీ గుర్తుంచుకుంటాను!" అన్నాడు గౌరవభావంతో నన్ను చూస్తూ అప్పలకొండ.

నేను చిన్నగా నవ్వి "థాంక్యూ, అప్పలకొండా!" అన్నాను. ■

## ఝాన్సీ సందడి!



ఆమె పేరు విన్నవెంటనే ఝాన్సీ లక్ష్మీబాయ్‌ని తలపింపజేసే ఝాన్సీరాణి, కనీసం తన పేరులోంచి 'రాణి' అన్న ముక్క ఎడిట్ చేసినా ఆ వీరవనితను గుర్తుచేసే కార్యక్రమానికి స్వస్తి చెప్పవచ్చుననుకుందో, ఏమో!

ఈమధ్య ఆమె పేరు అడిగితే 'ఝాన్సీ' అని మాత్రమే చెపుతోందట. టీవీల్లో ఆమె పనిచేసిన కార్యక్రమాల టైటిల్స్‌లో కూడా రెండక్షరాల 'ఝాన్సీ' అనే వేస్తున్నారు మరి!

ఏదేమైనా 'ఈ.టీ.వీ'వారి సండే సందడివారి పుణ్యమా అని ఝాన్సీ టీవీ నగరంలో బాగా సందడి చేస్తోందనే చెప్పాలి. ఆమె అభినయం, జోక్స్ చెప్పే తీరు, చక్కని టైమింగ్‌తో యాంకర్‌పర్సన్‌గా సండే సందడి కార్యక్రమాన్ని నడిపిస్తూ, సందడి చేస్తున్న ఝాన్సీ ఇంకో విషయంలోకూడా సందడి చేస్తోందండోయ్!

ఎందులో అంటారా ...? అదే ... యస్వీ కృష్ణారెడ్డిగారి సినిమా పరంపరలో ఎందులోనూ మిస్‌కాకుండా వేషం చేజిక్కించుకుంటూ వస్తున్న ఈమె రీసెంట్ రిలీజ్ 'పెళ్లిపీటలు' చిత్రంలో చేసిన సందడికూడా తక్కువేమీ కాదు!